క్లుప్తంగా

రైతుల సంక్షేమమే ఏఎంసీ ధ్యేయం



నూతన కార్యవర్గ సంఘంతో జిల్లా రైతు సంఘం అధ్యక్షుడు

సంతమాగులూరు (బల్లికురవ): ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతతో వ్యవసాయ మార్కెట్ కమిటీల పాలకమండలిని రిజర్వేషన్ ప్రకారం అన్ని గ్రామాలకు కేటాయించటం ఆనందాన్నిస్తుందని సంతమాగులూరు ఏఎంసీ చైర్మన్ కుంచపు సుబ్బాయమ్మరాఘవరావు అన్నారు. గురువారం ఏఎంసీలో చైర్మన్‌తోపాటు వైస్ చైర్మన్ ఇప్పల మునలారెడ్డి, డైరక్టర్‌గా వీరాంజనేయరెడ్డి, కోటేశ్వరమ్మ సుభాషిణి, సాల్మన్, నాగాబాయి, బొమ్మిశెట్టి బ్రహ్మయ్య, కత్తి రాఘవరావు, ఎస్‌కె మస్తాన్‌బీ, పేరం శ్రావణి, యు వీరయ్య, గుంజి దానయ్య, శేషమ్మ, శివయ్యలను ఎంపిక చేశారు. సెక్రటరీ చార్లెస్ నియామక పత్రాలను అందజేశారు. పదవీ బాధ్యతలు దక్కేందుకు కృషిచేసిన వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు బాచిన చెంచు గరటయ్య, రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య, పేరయ్యకు నూతన కార్యవర్గ సంఘ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

జే.పంగులూరు: రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు ఆధ్వర్యంలో గురువారం రోటరీ భవనంలో ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరానికి 97 మంది హాజరుకాగా, వీరిలో 62 మందికి కంటి శుక్లా ఆపరేషన్లు చేయాలని వైద్యులు నిర్ధారించారు. 62 మందికి శంకర్ కంటి వైద్యశాలకు ప్రత్యేక బస్సులో గురువారం మధ్యాహ్నం తరలించారు. ఈ సందర్భంగా ఆప్తాలమిక్ అధికారి డాక్టర్ ఎల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషికి కళ్లు ఎంతో ప్రధానమైనవని, కంటి చూపు లేకపోతే ఈ ప్రపంచాన్ని చూడలేమని అన్నారు. వైద్యులు శివచెన్నయ్య, ఆంజనేయులు పాల్గొన్నారు.

ఆపత్కాల సమయాల్లో అండగా ప్రభుత్వం

- బాధితులకు నిత్యావసరాలు, ఒక్కో కుటుంబానికి రూ.2500 నగదు పంపిణీ
- పాల్గొన్న ప్రభుత్వ సలహాదారు బత్తుల, ఎమ్మెల్యే కరణం



తమిళ కాలనీలో బాధితులకు నగదు, నిత్యావసర సరుకులు అందిస్తున్న ఎమ్మెల్యే కరణం

చీరాల/వేటపాలెం/చీరాల టౌన్: విపత్కర సమయాల్లో, ఆపదల్లో బాధితులకు ధైర్యం ఉండేలా చర్యలు తీసుకోవడంతో పాటుగా అండగా నిలిచి ఆర్థిక సాయం చేయడంలో సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ముందంజలో ఉంటారని చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి అన్నారు. మిచాంగ్ తుఫాన్ కారణంగా లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉంటున్న సెయింటాన్స్ స్కూల్ పక్కన ఉన్న తమిళులు కాలనీలోని తుఫాన్ బాధితులకు ప్రభుత్వ సాయం, నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే కరణం మాట్లాడుతూ మిచాంగ్ తుఫాన్ కారణంగా కురిసిన భారీ వర్షాలకు నియోజకవర్గంలోని తీరప్రాంత గ్రామాల్లోని ప్రజలు ఇబ్బందులు పడ్డారన్నారు. తుఫాన్ చర్యలు, ఏర్పాట్లలో అధికారులు తీసుకున్న శ్రద్ధ నిరుపామనమన్నారు. అన్ని శాఖల అధికారులు సమర్థవంతంగా పనిచేయడం వలన ప్రాణ, ఆస్తి నష్టాలు జరగలేదన్నారు. తుఫాన్ కారణంగా నిర్వాసితులను ఆదుకునేందుకు సీఎం జగన్ వెనువెంటనే నిధులు విడుదల చేయడంతో పాటుగా బాధితులకు పునరావాస కేంద్రాలు, ఆహారం, వసతులు కల్పించారన్నారు. చీరాల మండలం, అర్బన్ ప్రాంతాల్లో పునరావాస కేంద్రాల్లో ఆశ్రయం పొందిన ఒక్కో కుటుంబానికి ప్రభుత్వం విడుదల చేసిన నగదు రూ.2500తోపాటు నిత్యావసర సరుకులు అందరికి అందించి బాధితులకు అండగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, తహశీల్దార్ జీవిగుంట ప్రభాకర రావు, వైస్ చైర్మన్ జైసన్‌బాబు, పట్టణాధ్యక్షుడు కోంద్రు బాబ్జి, మండల పార్టీ అధ్యక్షుడు అంకాళ రెడ్డి, ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు సునీల్, మున్సిపల్ కౌన్సిలర్లు ఎబినేజర్, జగదీష్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ డి.కొండయ్య, పార్టీ నాయకులు సురేష్, వాసిమళ్ల బ్రదర్స్, ఎం.సుబ్బారావు, శివపార్వతి, సుధీర్, తదితరులు ఉన్నారు.

■ చీరాల మండలంలోని వాడరేవు గ్రామంలో తుఫాన్ కారణంగా పునరావాసా కేంద్రాల్లో ఆశ్రయం పొందిన 65 మత్స్యకార కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి రూ.2500 నగదుతో పాటుగా నిత్యావసర సరుకులు డిప్యూటీ తహశీల్దార్ పి.సురేష్‌బాబు, ఈవోఆర్డీ మురళీబాపూజీ, పంచాయతీ సెక్రటరీ రామసుబ్బారెడ్డి, మండల ఆర్ఐ శేఖర్‌ను అందించారు. ఈసందర్భంగా డీటీ మాట్లాడుతూ మిచాంగ్ తుఫాన్ కారణంగా మూడు రోజుల పాటుగా చీరాల మండలంలో 602 మంది నిర్వాసితుల కోసం ఏడు పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి ఆహారం, వైద్య సేవలు అందించామన్నారు. కార్యక్రమంలో వీఆర్వో రాజేష్, సచివాలయ ఉద్యోగులు ఉన్నారు.

■ వేటపాలెం మండల పరిధిలోని తుఫాన్ కారణంగా ఏర్పాటు చేసిన నాలుగు పునరావాస కేంద్రాల్లో ఆశ్రమం పొందిన 75 కుటుంబాలకు చెందిన 117 మంది బాధితులకు నిత్యావసరాలు, ప్రతి కుటుంబానికి రూ. 2,500 నగదు తహశీల్దార్ అశోక్‌వర్ధన్ పంపిణీ చేసినట్లు తెలిపారు.

తుఫాన్ బాధితులకు ప్రభుత్వ సహకారం..

స్వర్ణ (కారంచేడు): తుఫాన్ ప్రభావంతో వచ్చిన వరదలతో నిరాశ్రయులుగా ఉన్న సుమారు 100 కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఆర్థిక సహకారం అందిస్తున్నామని ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు అన్నారు. గురువారం రాత్రి ఆయన మండలంలోని స్వర్ణ ఉన్నత పాఠశాల వద్ద ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో తలదాచుకుంటున్న గ్రామానికి చెందిన ఎస్టీలకు ఒక్కో కుటుంబానికి రూ 2500, నిత్యావసర వస్తువులను ఆయన పంపిణీ చేశారు. కార్యక్రమంలో నున్న రామాంజనేయులు, మోటాని మధుసూదనరావు, కార్యదర్శి శ్రీనివాసరావు, స్థానికులు పాల్గొన్నారు.

మార్టూరు: యర్రంవారిపాలెం గ్రామంలో వరద ఉధృతికి ఇళ్లల్లోకి నీరు వచ్చి తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రజలను ఆయన పరామర్శించారు. ప్రభుత్వం నుంచి ఆయన ఆ కుటుంబాలకు తక్షణ నష్టపరిహారంగా 25 కేజీల బియ్యంతో పాటు, రూ 1000 నగదును పంపిణీ చేశారు. కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు పాల్గొన్నారు.



యర్రంవారిపాలెంలో నష్టపరిహారం పంపిణీ చేస్తున్న బత్తుల బ్రహ్మానందరెడ్డి



వాడరేవులో బాధిత కుటుంబానికి రూ.2500 నగదు అందిస్తున్న డీటీ సురేష్



స్వర్ణలో బాధితులకు పరిహారం అందిస్తున్న ఎంపీపీ వాసుబాబు

సీఎంఆర్ఎఫ్‌తో రోగులకు ఆర్థిక చేయూత



సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్సీ సునీత

- చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ సునీత

చీరాల టౌన్: అనారోగ్యంతో బాధపడుతున్న వారికి ఆరోగ్య భద్రత కల్పించడంతో పాటుగా అకస్మాత్తుగా శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి ఆర్థిక ఇబ్బందులు లేకుండా చేసి చేయూతనందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఉపయోగపడుతుందని ఎమ్మెల్సీ, వైఎస్సార్ సీపీ మహిళా విభాగం అధ్యక్షురాలు పోతుల సునీత అన్నారు. గురువారం మండలంలోని ఈపురుపాలేనికి చెందిన ఇరువురు బాధితులను పరామర్శించి వారికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్సీ అందజేశారు. ఈపురుపాలేనికి చెందిన అవ్వారు సరస్వతికి రూ.3 లక్షలు, గొర్ల వీరాంజనేయులుకు రూ.1.80 లక్షల చెక్కులను సునీత అందించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పేదల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కార్పొరేట్ వైద్యాన్ని పేదలకు అందించి ప్రాణాలను కాపాడుతున్నారన్నారు. అత్యవసర పరిస్థితుల్లో శస్త్ర చికిత్సలు చేయించుకున్న ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారికి ఆర్థిక చేయూతనందించేందుకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించి పేదలకు అండగా నిలుస్తుందన్నారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకుడు పోతుల సురేష్, మాజీ కౌన్సిలర్ ఎం.బుల్లిబాబు, అవ్వారు ఆదినారాయణ, అవ్వారు మోహనరావు, బూదాటి సుబ్బారావు, ఊట్ల వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

నీటి ప్రవాహానికి అడ్డంకులు తొలగించాలి



గుర్రపుడెక్క తొలగింపును పరిశీలిస్తున్న ఆమంచి

- నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి

కారంచేడు: మిచాంగ్ తుఫాను ప్రభావంతో దిగువున ఉన్న కారంచేడు ప్రాంతంలోనే వరదనీరు ఎక్కువగా నిలబడిపోయిందని, ఈ నీటిని తక్షణమే యుద్ధప్రాతిపదికన ప్రవహించడానికి అడ్డుగా ఉన్న తూటు, గుర్రపుడెక్కలను తొలగించే పనులు ముమ్మరం చెయాలని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. గురువారం ఆయన వాడరేవు–పిడుగురాళ్ల జాతీయ రహదారిపై కారంచేడు సమీపంలో వేటపాలెం స్ట్రయిట్ కట్ కుడి కాలువను ఆయన పరిశీలించారు. పొక్లెయిన్ సహకారంతో రెండు రోజుల నుంచి పనుల చేస్తున్నా తరగడం లేదని ఆయన అసహనం వ్యక్తం చేశారు. ఇక్కడ ఉన్న అడ్డంకులు తొలగితేనే కారంచేడును చుట్టిముట్టిన వరద నీరు బయటకు వస్తుందన్నారు. కొమ్మమూరు కాలువకు రెండు చోట్ల గండ్లు పడటంతో పాటు, కారంచేడు–పర్చూరు రోడ్డులో ఉన్న మొండి కాలువకు కూడా గండి పడటం వలనే ఇంత ఉపద్రవం వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నీరుకట్టు వాసుబాబు, ఆదిపూడి మాజీ సర్పంచ్ కారుమూడి సుబ్బారెడ్డి, డ్రైనేజీ, ఇరిగేషన్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నష్టపోయిన ప్రతి రైతునూ ఆదుకుంటాం



ఏల్చూరులో గ్రామస్తులతో మాట్లాడుతున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య



పర్చూరులో మిరపను పరిశీలిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి

- దెబ్బతిన్న పంటల పరిశీలన
- ఎమ్మెల్యే కరణం, శాప్‌నెట్ కృష్ణచైతన్య, నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి

చీరాల: మిచాంగ్ తుఫాన్‌తో దెబ్బతిన్న ప్రతి రైతనూ ఆదుకునేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చీరాల ఎమ్మెల్యే కరణం బలరామకృష్ణమూర్తి పేర్కొన్నారు. గురువారం మండలంలోని చీరాలనగర్, కొత్తపాలెం పంచాయతీల్లో దెబ్బతిన్న పంట పొలాలు, దండుబాట, స్వర్ణ రోడ్డు ప్రాంతాల్లోని బ్రిడ్జిల వద్ద పేరుకుపోయిన గుర్రపు డెక్కల ప్రాంతాలను చీరాల ఆర్డీవో సరజిని, డ్రైనేజీ అధికారులతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మిచాంగ్ తుఫాన్‌తో దెబ్బతిన్న పంట పొలాల్లో నీరు నిల్వలేకండా చేయడంతో పాటుగా కాలువల్లో నీటిపారుదలకు ఇబ్బందులు లేకుండా అధికారులు అన్నీ ఏర్పాట్లు చేయాలన్నారు. త్వరగా చేసి అన్నదాతలకు ఇబ్బందులు లేకుండా చూడాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కాలువల్లో పేరుకున్న గుర్రపు డెక్కలను తీసివేసి వర్షపునీరు పారుదల అయ్యేలా చూడాలన్నారు. అన్నిశాఖల అధికారులు సమన్వయంగా పనిచేసి ప్రజలు, అన్నదాతలకు ఇబ్బందులు లేకుండా పనిచేయాలన్నారు. ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, తహశీల్దార్ జె.ప్రభాకరరావు, డ్రైనేజీ డీఈ సుబ్బారావు, మండల పార్టీ అధ్యక్షుడు అంకాళరెడ్డి, పార్టీ నాయకులు అద్దంకి రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రత్నారెడ్డి, బాజి రెడ్డి, పంచాయతీ సెక్రటరీలు, వీఆర్వోలు, సిబ్బంది పాల్గొన్నారు.

792 హెక్టార్లలో పంటనష్టం..

వేటపాలెం: మండల పరిధిలోని సాగు చేసిన వివిధ పంటలు మిచాంగ్ తుఫాన్ కారణంగా ప్రాథమికంగా 792 హెక్టార్లలో నష్టం వాటిల్లినట్లు ఏఓ ఎ.కావేరినాథ్ గురువారం తెలిపారు. వరి పంట 280 హెక్టార్లు, మినుము 389 హెక్టార్లు, వేరుశనగ 62 హెక్టార్లు, మొక్కజొన్న 58 హెక్టార్లు, పొగాకు మూడు ఎకరాల్లో అంచనా వేశామన్నారు. త్వరలో క్షేత్రస్థాయిలో అన్ని పరిశీలించి పూర్తి నివేదిక ప్రభుత్వానికి అందిస్తామని చెప్పారు.

అంచనాల్లో అలసత్వం వద్దు..

అద్దంకి/బల్లికురవ: మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో పంటలు నష్టపోయిన పంటల అంచనాల్లో



కాలువలో గుర్రపుడెక్క తొలగించాలని అధికారులను ఆదేశిస్తున్న ఎమ్మెల్యే కరణం

అధికారులు అలసత్వం వహించవద్దని, వాస్తవ పరిస్థితులను ఉన్నతాధికారులకు తెలియజేసి రైతులను ఆదుకోవాలని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణ చైతన్య అన్నారు. గురువారం సంతమాగులూరు మండలంలోని పలు గ్రామాల్లో అరటి, శనగ, మిర్చి పంట నష్టపోయిన రైతుల పొలాలను పరిశీలించారు. రైతుల నుంచి పంట నష్టం ఏ మేరకు జరిగిందో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ ఈ ఏడాది వరుణుడు రైతుల నడ్డి విరిచాడని, ఖరీఫ్‌లో పంటలు పూర్తిగా సాగు చేయలేని పరిస్థితి ఉందన్నారు. ఈ క్రమంలో రబీలో సాగు చేసిన పంటలను మిచాంగ్ మింగేసిందన్నారు. దాంతో వారికి ఆర్థిక భారం కలుగకుండా నష్టపోయిన వాస్తవ అంచనాలను అధికారులు తయారు చేసి పంపాలన్నారు. సంతమాగులూరు మండలం ఏల్చూరు గ్రామ ఎస్సీ కాలనీలో తుఫాన్ కారణంగా ఇబ్బంది పడుతున్న వారిని కలిసి ధైర్యం చెప్పారు. పరిశీలనలో ఆయన వెంట గ్రామ నాయకులు బీ సాంబయ్య, గాలయ్య స్థానిక నాయకులు కార్యకర్తలు ప్రజలు ఉన్నారు.

■ బల్లికురవ మండలంలోని ఎస్ఎల్ గుడిపాడు, కొప్పరపాడు, గ్రామాల్లో తుఫాన్ ప్రభావంతో నష్టపోయిన వరి, మొక్కజొన్న, చెరకు పంటలను శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య పరిశీలించారు. వ్యవసాయశాఖ, ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో గ్రామాల వారీగా ప్రాథమిక అంచనాలు తయారు చేశారని తెలిపారు. ఈ పరిశీలనతో బాపట్ల జిల్లా రైతు, మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య, ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, వ్యవసాయశాఖ ఏడీఏ కేవీ శ్రీనివాసరావు, ఏవో ఎస్‌పీసీ కుమారి, తహశీల్దార్ కె రవిబాబు,

స్థానిక నేతలు పాల్గొన్నారు.

ప్రతిరైతును ఆదుకుంటాం..

పర్చూరు (చినగంజాం): మిచాంగ్ తుఫాను ప్రభావంతో పంటలు నష్టపోయిన ప్రతి ఒక్క రైతును ఆదుకుంటామని మాజీ ఎమ్మెల్యే, పర్చూరు నియోజకవర్గ ఇన్‌చార్జి ఆమంచి కృష్ణమోహన్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని వీరన్నపాలెం, ఉప్పుటూరు, పోతుకట్ల, రమణాయపాలెం, గొల్లపూడి, తిక్కరాజుపాలెం, అడుసుమల్లి, చిననందిపాడు గ్రామాల్లో సందర్శించారు. ముంపునకు గురైన ప్రతి బాధితుడికి అవసరమైన నష్టపరిహారాలు అందించేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నామన్నారు. రైతులకు సబ్సిడీ ధరకు ప్రభుత్వం అందించే శనగలను ఉచితంగా అందేలా ప్రయత్నం చేస్తానన్నారు. ఎన్ని హెక్టార్లలో పంట నష్టం జరిగిందో అంచనా వేయాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. ఈ–క్రాప్ చేయించక పోయినా నష్టపోయిన రైతులందరికీ పరిహారం ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఏడీఏ మోహనరావు, ఏఓ రామ్మోహన్‌రెడ్డి, ముప్పాళ్ల రాఘవయ్య, సర్పంచ్‌లు రామకృష్ణ, సుబ్బారావు, తిరుమలేశ్వరరావు, ఆకుల హేమంత్, జంగా అనీల్‌లు పాల్గొన్నారు.



ఎస్ఎల్ గుడిపాడులో దెబ్బతిన్న వరిపంటను పరిశీలించి సూచనలిస్తున్న చైతన్య

పేదల హృదయాల్లో నిలిచిన గొట్టిపాటి



నరసింహారావు విగ్రహానికి నివాళులర్పిస్తున్న భరత్, కుటుంబ సభ్యులు

యద్దనపూడి: రాజకీయాల్లో మానవీయ విలువలే ప్రజాస్వామ్య విలువలుగా భావించిన మహోన్నతమైన వ్యక్తి గొట్టిపాటి నరసింహారావు అని పలువురు వక్తలు కొనియాడారు. మాజీ ఎమ్మెల్యే గొట్టిపాటి నరసింహారావు 10వ వర్ధంతి గురువారం ఆయన స్వగ్రామం యద్దనపూడిలో ఘనంగా నిర్వహించారు. తొలుత గ్రామంలోని ప్రధానకూడలిలో ఉన్న నరసింహారావు కాంస్య విగ్రహానికి ఆయన తనయుడు వైఎస్సార్ సీపీ నాయకుడు గొట్టిపాటి భరత్‌కుమార్, కుమార్తె లక్ష్మి, నరసింహారావు సతీమణి పద్మావతిలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నరసింహారావు ఘాట్‌కు చేరుకొని నివాళులర్పించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు రావూరి వేణుబాబు, వల్లేరు బాలకోటేశ్వరావు, ముప్వల రాంబాబు, గోరంట్ల సాంబయ్య, కొత్తపల్లి ముసలయ్య, తనుబొద్ది వీరారెడ్డి, మార్నెళ్ల శ్రీధర్, తూబాటి వెంకటేష్, వేమల సాంబయ్య, గొట్టిపాటి సతీష్, చుండి రామకృష్ణ, అయ్యప్పఖాన్, యన్నం శ్రీను, మానుగొండ శ్రీనివాసరెడ్డి, నక్కా పోతిరెడ్డి, కొరిటాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

వీఆర్‌వో, వీఏఏలకు గాయాలు

బల్లికురవ: బైకుపై విధులకు వెళ్తున్న వీఆర్‌వో, వీఏఏలకు కుక్క అడ్డురావటంతో కిందపడి గాయాల పాలయ్యారు. ఈ ఘటన గురువారం బల్లికురవ–అద్దంకి ఆర్‌అండ్‌బీ రోడ్డులోని గుంటుపల్లి గ్రామ సమీపంలో జరిగింది. అందిన సమాచారం ప్రకారం ఉప్పుమాగులూరు వీఆర్‌వో అశోక్ చక్రవర్తి, మల్లాయపాలెం ఆర్‌బీకే వీఏఏ షేక్ సుభాని ఇరువురు ఒకే బైకుపై అద్దంకి నుంచి బల్లికురవ వైపు వస్తున్నారు. కుక్క అడ్డురావటంతో బైకు పనుంచి కిందపడిరువురు గాయాలపాలయ్యారు. వైద్యాధికారులు రమీజ్ అహమ్మద్, భారతి ప్రాథమిక చికిత్స చేశారు. ఉన్నత చికిత్స కోసం అద్దంకి, నరసరావుపేట వైద్యశాలలకు వెళ్లారు. క్షతగాత్రులను వైద్యశాలలో తహశీల్దార్ కె రవిబాబు, ఏవో ఎస్‌పీసీ కుమారి పరామర్శించారు.

అద్దంకి డివిజన్ పరిధిలో రూ. 20 లక్షల నష్టం

అద్దంకి రూరల్: తుఫాన్ వల్ల అద్దంకి డివిజన్ పరిధిలో రూ.20 లక్షలు నష్టం వాటిల్లినట్లు ఈఈ మస్తాన్‌రావు గురువారం వెల్లడించారు. ఈనెల 4,5 తేదీల్లో తుఫాన్ వల్ల అద్దంకి డివిజన్ పరిధిలో 7 మండలాల్లో ఉన్న 31 సబ్‌స్టేషన్లకు గాను 18 సబ్ స్టేషన్లలో విద్యుత్ అంతరాయం కలిగిందన్నారు. వీటిలో సుమారు 374 విద్యుత్ స్తంభాలు విరిగి పడటం వల్ల రూ.20 లక్షలు నష్టపోయినట్లు తెలిపారు. సీఎండీఏపీ సీఎండీ పద్మజనార్దనరెడ్డి సూచనల మేరకు అంతరాయం ఏర్పడిన వెంటనే యుద్ధప్రాతిపదికన మరమ్మతులు చేపట్టినట్లు తెలిపారు. డైరెక్టర్ జైభారతిరావు, సీజీఎం పద్మప్రావ్యం, కేజీబీ సత్యనారాయణ సహకారంతో విద్యుత్ సరఫరా పునరుద్ధరించగలిగామని తెలిపారు.



విద్యుత్ స్తంభాలపై మరమ్మతులు చేపడుతున్న సిబ్బంది

గ్రామాభివృద్ధికి వికసిత్ భారత్ కృషి

చీరాల టౌన్: గ్రామాల్లో ఉన్న సమస్యలను పరిష్కరించి గ్రామాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన వికసిత్ భారత్ అద్భుతమని ఈవోఆర్డీ మురళీబాపూజీ అన్నారు. గురువారం మండలంలోని వాడరేవు, బుర్లవారిపాలెం, పిట్టువారిపాలెం గ్రామ పంచాయతీల్లో వికశిత్ భారత్ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సులు నిర్వహించారు. ఈసదస్సుకు పంచాయతీ రాజ్, రెవెన్యూ, ఐసీడీఎస్, విద్యాశాఖ, ఎన్ఆర్ఈజీఎస్ శాఖల అధికారులు పాల్గొన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రాయితీల గురించి వివరించారు. అనంతరం ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పంచాయతీల కార్యదర్శులు రామసుబ్బారెడ్డి, ఇమ్రాన్, మాధవి, మాజీసర్పంచ్ ఎరిపిల్లి రమణ, పలు పాఠశాలల ఉపాధ్యాయులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అభివృద్ధి పరిచేందుకు ప్రధాని మోదీ కృషి..

బల్లికురవ: దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు ప్రధాని నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని మండల ప్రత్యేకాధికారి బాల సుబ్రమణ్యం అన్నారు. గురువారం కొప్పరపాలెం, ఉప్పుమాగులూరు గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్ప యాత్రలు నిర్వహించారు. మహిళల కోసం ఉజ్వల యోజన గ్యాస్ కనెక్షన్లు రైతులకు పీఎం కిసాన్, నానో ఎరువులు, భూసార పరీక్షలు, కిసాన్ క్రెడిట్ కార్డులు, బ్యాంకుల ద్వారా బీమా, సురక్షిత నీరు అందించేందుకు జల్‌జీవన్ నిధులు కేటాయిస్తున్నట్లు చెప్పారు. పథకాలపై అవగాహనతో ప్రతిజ్ఞ చేయించారు. ఎంపీడీవో బ్రహ్మయ్య, సర్పంచ్‌లు అమల, మహాలక్ష్మమ్మ, ఎంపీటీసీ ఆదెమ్మ, నోడల్ అధికారి బీ. సురేంద్రబాబు, వైద్యాధికారి రమీజ్ అహమ్మద్, అధికారులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



బల్లికురవ: బోర్డులు ఆవిష్కరిస్తున్న పేరయ్య, ఎంపీపీ




రాజుగారిపాలెంలో జాబితా ప్రదర్శనలో నాయకులు

బల్లికురవ: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివద్ధి పథంలో నడిపిస్తున్నారని బాపట్ల జిల్లా రైతు, మండల పార్టీ అధ్యక్షుడు చింతల పేరయ్య అన్నారు. గురువారం వెలమవారిపాలెం సచివాలయంలో డిస్‌ప్లే బోర్డులు ఆవిష్కరించారు. గ్రామంలో పార్టీ జెండా, వైఏపీ నీడ్స్ జగన్ కార్యాక్రమంలో ఆయన మాట్లాడారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందాలంటే జగన్‌ను రెండోసారి సీఎంగా గెలిపించుకోవాల్సిన బాధ్యత మనఅందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ బడుగు శ్రీలక్ష్మి, ఉపాధ్యక్షుడు ఐవీ సుబ్బారెడ్డి, జెసీఎస్ అధ్యక్షుడు టీ. నరేష్, సర్పంచ్ ఎస్ ప్రభుదాస్, ఈవోఆర్డి సుమతి, సెక్రటరీ కెవీ అనిల్ కుమార్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

రాజుగారిపాలెంలో ..

మార్టూరు: మండలంలోని రాజుగారిపాలెంలో గురువారం సాయంత్రం నాయకులు, అధికారులు ఏపీకి వైఎస్ జగన్ తిరిగి ఎందుకు ముఖ్యమంత్రి కావాలనే కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు పఠాన్ కాలేషావలి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు గ్రామంలోని వీధుల్లో తిరుగుతూ కరపత్రాలు పంచిపెట్టారు. ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. రూ 16.4 కోట్లతో చేసిన అభివద్ధిని వారు ప్రదర్శించారు. ఉప్పలపాటి తిరుపతిరాజు, శ్రీనివాసరాజు, రాజు, రమేష్, గడ్డం మస్తాన్‌వలీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

చారిత్రక ఆలయాన్ని పరిశీలించిన తహసీల్దార్



ఆలయాన్ని పరిశీలించి మాట్లాడుతున్న తహసీల్దార్

బల్లికురవ:

మండలంలోని కొనిదెనలో శ్రీదేవి, భూదేవి సమేత చెన్నకేశవస్వామి ఆలయానికి భారీ వర్షాలకు బుడగాలు కూలింది. ఈ విషయాన్ని సాక్షి బాపట్ల జిల్లా పేజీలో 'కూలిన చారిత్రక ఆలయ శిఖరం' అనే శీర్షికతో ప్రచురితమవడంతో గురువారం సాయంత్రం ఆలయాన్ని కూలిన శిఖరాన్ని తహసీల్దార్ కె. రవిబాబు, రీసర్వే డీటీ ఎం ప్రశాంత్ పరిశీలించారు. ఆలయ అర్చకులు

సాక్షి ఎఫెక్ట్..

ఐ శోభనాచార్యులు ఆలయానికి ఉన్న విశిష్టతను తెలియజేశారు. సుజీర్ణమైన భూములు ఉన్న అభివృద్ధికి నోచుకోలేదని గ్రామస్తులు వివరించారు. ప్రస్తుతం జీర్ణావస్థతో కూలిపోయిన ఆలయానికి ఉన్నత విద్యావంతులు ఉన్న దున విద్యార్థులు, భక్తులు ఆలయానికి వెళ్లకుండా దండోరాతోపాటు ఫ్లెక్సీ ఏర్పాటు చేయాలని వీఆర్‌వో శివనాగేశ్వరరావును ఆదేశించారు.